పకడ్బందీగా ప్రజాభిప్రాయ సేకరణ

పెద్దపల్లి, అక్టోబర్23: సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సూచించారు. బీసీ కమిషనర్ బాలమాయ దేవితో కలిసి చైర్మన్ సమగ్ర కులాల స్థితిగతుల సర్వే పై ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు సంబంధించి నవంబర్ ఒకటో తేదీన ప్రజాభిప్రాయ సేకరణ కరీంనగర్ కలెక్టరేట్‌లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుంచి అన్ని కుల సంఘాలు, సంచార జాతుల వారు హాజరయ్యేలా విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. వీసీలో అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సందర్శన

సుల్తానాబాద్ రూరల్ , అక్టోబర్ 23: 'గ్రామ దర్శిని'లో భాగంగా నారాయణ రావుపల్లి గ్రామాన్ని కరీంనగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ హై స్కూల్ చైర్మన్ సౌగాని కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం సందర్శించారు. కొంతమంది పేదలను గుర్తించారు. గ్రామానికి చెందిన మోటం రాజమ్మ , బర్రె రాయమల్లు కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోలుగురి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్, ఏవో తుంగాని సంపత్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యార్థులు ఉన్నారు.

ఎంజాయిమెంట్ సర్వేపై అభిప్రాయాలు చెప్పాలి

రామగిరి, అక్టోబర్ 23: ఎంజాయిమెంట్ సర్వేపై రైతులు తమ అభిప్రాయాలను చెప్పాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. బుధవారంపేట, రాజాపూర్‌లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి పర్యటించారు. రెవెన్యూ రికార్డులు సరి చేయడానికి బుధవారంపేట, రాజాపూర్‌లో దాదాపు 700 ఎకరాల ఎంజాయిమెంట్ సర్వే పూర్తి చేశామన్నారు. పూర్తి చేసిన ఎంజాయిమెంట్ సర్వేపై రైతులు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు ద్వారా తెలియజేయాలని కోరారు. రైతుల అంగీకారంతో సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేసేందుకు గాను తహసీల్దార్, ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇన్‌చార్జి ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ ఉన్నారు.

ఉపాధి హామీని వినియోగించుకోవాలి

పెద్దపల్లి, అక్టోబర్23: జిల్లాలోని కూలీలు ఉపాధి హామీ పథకాన్ని సంపూర్ణంగా వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగిరి : మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు పురోగతిపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. జిల్లాలో 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న కుటుంబాలు తక్కువగా నమోదు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నర్సరీలో 12 వేల మొక్కలు పెంచాలని, ప్లాంటేషన్ సీజన్ సమయానికి నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీవో రవీందర్, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా ఉద్యాన అధికారి జగ

● కలెక్టర్ కోయ శ్రీహర్ష

న్మోహన్‌రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పరిపాలన పటిష్టంగా ఉండాలి..

గ్రామ పరిపాలన పటిష్టంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 3వేల పైచిలుకు జనాభా గల 17 పంచాయతీల పాలనపై కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణశ్రీ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. జీపీల్లో అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకోవాలన్నారు. సీఎస్ఆర్ కింద బసంత్‌నగర్‌లో కేశోరాం సిమెంట్, పన్నూరులో సింగరేణి సంస్థ వీధి దీపాలు, పారిశుధ్య బాధ్యత తీసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. డీపీవో వీర బుచ్చయ్య, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

ప్రైవేట్ పనులకు జీపీ ట్యాంకర్

ఓ వ్యక్తి ఇంటి అవసరాలకు వాడుకుంటున్న వాటర్ ట్యాంకర్

ముత్తారం, అక్టోబర్ 23: పల్లెలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రతి జీపీకో ట్రాక్టర్ మంజూరు చేసిన విషయం తెలిసింద. అయితే పోతారం గ్రామంలోని జీపీ ట్రాక్టర్‌ను ఓ వ్యక్తి తన సొంత అవసరాలకు వాడుకుంటున్నాడు. మైదంబండ జీపీకి చెందిన ట్యాంకర్‌ను పోతారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణ పనులకు జీపీ వాటర్ ట్యాంకర్‌ను ఉపయోగించుకుంటున్నాడు.తమ పనులకు వాడుకోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ అవసరాల కోసం వినియోగించుకుంటే సదరు వ్యక్తి పంచాయతీకి డబ్బులు చెల్లించి రశీదు తీసుకొని వాడుకునే వెసులు బాటు ఉంది. కానీ గ్రామపంచాయతీకి ఎలాంటి రుసుము చెల్లించ కుండా ఇలా వాడుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్, ట్యాంకర్ ను ప్రవేటుగా వాడుకుంటున్న వారిపై, అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

బాధ్యతల స్వీకరణ

ధర్మారం,అక్టోబర్23: ఎన్‌పీడీఎల్ ధర్మారం ఆపరేషన్ ఏడీఈగా టీ విజయ్ గోపాల్‌సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏడీఈ కనుకయ్య పెద్దపల్లికి బదిలీపై వెళ్లారు.

నేడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెద్దపల్లి, అక్టోబర్23: పెద్దపల్లి ఏఎంసీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మె ల్యే విజయరమణారావు గురువారం ప్రా రంభించనున్నారని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజు పృథ్వీ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT:DARMAPURI
OS.NO 217 OF 2022
Between:
Gellu Chandraiah, S/o. late Gellu Komuraiah, aged:45 years Occ:Agri' R/o.Rajarampalli V/o. Endapalli mandal.
...Petitioner/Plaintiff
AND
1. Gellu Kavitha, W/o. late Gellu Pochaiah, aged: 40 years,Occ:Household, R/O. Malkapalli V/o.Kasipeta mandal, Manchirial District.
2. Totla Ammakka W/o.Rajesham, aged:30 years, Occ:Household, R/O. Endapalli Village and mandal
...Respondents/ Defendants
3. Gellu Shekar S/O. Gellu Ailaiah, aged: 45 years, R/O. RajaramPalli V/O. Endapalli mandal.
4. The Tahasildar, Jagital
5. Samala Sharada W/o. Ravindar Reeddy, aged: 45 years, R/o.Bommareddypalli, V/o.Darmaram Mandalam.
...Proposed Parties
NOTICE
To,
D1. Gellu Kavitha W/O. Late Gellu Pochaiah, aged: 40 years, R/o. Malkapalli V/o. Kasipeta Mandal, Manchirial District.
D3. Gellu shekar S/o.Gellu Ailaiah,aged:45years, R/o.Rajarampalli V/o.Endapalli mandal.
D4. The Tahasildar, Jagital
D5. Samala Sharada W/o. Ravindar Reeddy, aged:45years, R/o.Bommareddypalli, V/o. Darmaram Mandalam.
Whereas the petitioner/plaintiff filed IA.No. 249/2016 U/O 1 R 10 of CPC add the proposed Defendant No.3, IA.No.314/2022 U/O 1 R 10 of CPC to add the proposed defendant No.4, IA.No.366/2022 U/O 1 R 10 of CPC to add the defendant No.5, and IA.No.316/2022 U/O 6 R 17 of CPC to carry out amendment accordingly.
The said IA's and O.S. is posted on 5-11-2024 at 10-30 AM for your appearance and counter. You may appear personally or through Advocate to file counter without fail. If you fail to appear the matter will decided in their absence and exparte order be passed.
Given under the order of the court vide order in IA.No.217/2022
Sd/-**MEKALA MALLESHAM YADAV** Advocate
Shanthinagar Peddapalli. Cell : 9848410489

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, ప్యాక్స్ చైర్మన్ బలరాంరెడ్డి

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మారం,అక్టోబర్23: సాయంపేట, బుచ్చయ్యపల్లి, కానంపల్లి, నర్సింహులపల్లి, పైడిచింతలపల్లి, బొట్లవనపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, పాక్స్ వైస్ చైర్మన్ సామంతుల రాయమల్లు, ఏఎంసీ డైరెక్టర్లు కాంపల్లి రాజేశం, వడ్లకొండ సుమతి-అంజయ్య, పాక్స్ డైరెక్టర్లు భారత స్వామి, దీటి శ్రీనివాస్, మోర కొమురయ్య, సాయిరి కుమార్, దేవి లింగమ్మ, విండో సీఈవో రాసూరి మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుర్రం మోహన్ రెడ్డి,కొత్త నర్సిం హం, బీఆర్ఎస్ నాయకులు రెడపాక శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్, గుర్రం తిరుపతి, కూస తిరుపతి, పాక వెంకటేశం, ఐత వెంకట స్వామి, బొంగాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

ఓదెల : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, అక్టోబర్ 23: పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. రూపునారాయణపేట మానేరు వాగు పై రూ.80కోట్లతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. గుంపుల నుంచి తనుగుల, విలాసాగర్, జమ్మికుంటకు వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో కాంట్రాక్టర్, సంబంధిత శాఖ అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించారు. అనంతరం నిర్మాణ పనులను ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్ముకుంటే గింజ కోత లేకుండా డబ్బులు వచ్చేలా చూసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే విజయరమణావు పేర్కొన్నారు. పొత్కపల్లి, ఓదెలలో ప్యాక్స్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, నాయకులు ఆకుల మహేందర్, చింతిరెడ్డి విజయేందర్‌రెడ్డి, చీకట్ల మొండయ్య, తిప్పారపు సంపత్, బోడకుంట చినస్వామి, పిట్టల రవి, పడాల రాజు, రెడ్డి రజనీకాంత్, నీర్ల శ్రీనివాస్, అంకం రమేశ్, బొంగోని శ్రీనివాస్, తీర్థాల వీరన్న. బోడకుంట శంకర్, దొడ్డె శంకర్, వంగ రాయమల్లు, చొప్పరి రాజయ్య, ప్యాక్స్ సీఈవో గోలి అంజిరెడ్డి, ఏపీఎం లతామంగేశ్వరి, సీసీ శ్రీనివాస్, స్వశక్తి మహిళలు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కోతపెడితే ఊరుకునేది లేదు

సుల్తానాబాద్, అక్టోబర్ 23 : కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడైనా వడ్లు కోత పెడితే ఊరుకునేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ ఏఎంసీలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఓ శ్రీమాల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఏఎంసీ కార్యదర్శి నారా మనోహర్, నాయకులు మినుపాల ప్రకాశ్ రావు, సాయిరి మహేందర్, చిలుకు సతీష్, జానీ, సీఈవో బురుగు సంతోష్, తదితరులున్నారు.

శంకుస్థాపన

ఎలిగేడు,అక్టోబర్ 23 : మండలంలో పలు రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం శంకుస్థాపన చేశారు. బీరన్న ఆలయ ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, పీఆర్ఏఈ జగదీశ్ బాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట బీజేవైఎం ధర్నా

పెద్దపల్లి టౌన్, అక్టోబర్23: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట బీజేవైఎం నాయకులు బుధవారం ధర్నా చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శవంగారి సతీశ్ డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు పల్లె సదానందం, జంగ చక్రధర్‌రెడ్డి, అభినవ్, అభిల్, కాంత్రికుమార్, సందీప్, కృష్ణ, సంతోశ్, విజయ్, వెంకటేశ్, ఆకాశ్, రిషికేశ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వైద్య సేవలపై ఫిర్యాదు

కమాన్‌పూర్, అక్టోబర్ 23: కమాన్‌పూర్ ప్రభుత్వ దవాఖానలో సిరంజీలు, ఐవీ కొరతతో రోగులు ప్రైవేట్ మెడికల్ షాపుల నుంచి కొనుగోలు చేసుకొని రావల్సిన పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు ఎంపీడీవోకు బుధవారం ఫిర్యాదు చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలిని కలిసి వివరణ అడిగితే అలాంటిదేమి లేదని మందులు అన్ని అందుబాటులోనే ఉన్నాయని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నీలం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో గ్యాల్మీ పండుగ

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 23: రామగుండం పోలీసు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో గురువారం గ్యార్మీపండుగ భక్తిశ్రద్ధలతో జరిగింది. సీపీ ఎం శ్రీనివాస్ ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం చిన్నారులకు బట్టలు పంపిణీ చేశారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, రామగుండ ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ ఏఆర్ సుందర్‌రావు, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, సంపత్, సీఐలు, ఎస్ఐలు, ముస్లిం మతపెద్దలు ఉన్నారు.

క్రీడాదుస్తులు అందజేత

జూలపల్లి, అక్టోబర్ 23 : జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పీడీ సురేశ్, అతని మిత్రులు శ్రీనివాస్, లక్ష్మణ్, శేఖర్, కుమార్, చందు సమకూర్చిన క్రీడా దుస్తులను డీఈవో మాధవి విద్యార్థులకు బుధవారం అందజేశారు. దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో సరస్వతి, హెచ్ం లక్ష్మణ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కూసి సరోజన పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్23: వచ్చే నెలలో ఎన్టీపీసీలో నిర్వహించనున్న కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎరవెల్లి ముత్యంరావు కోరారు. పెద్దపల్లిలోని పార్టీ కార్యాలయంలో మహాసభ కర పత్రాలను బుధవారం విడుదల చేశారు. నాయకులు సీపెల్లి రవీందర్, మోదుంపల్లి శ్రావణ్, కల్లెపల్లి అశోక్, ఆర్ల సందీప్, జిల్లెల ప్రశాంత్, సీపెల్లి దిలీప్ ఉన్నారు.

రక్షణ చట్టం తేవాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో నిజాయితీ పని చేస్తున్న ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టం తేవాలని ఏపీ గిరిజన శాఖాధికారి కేఎస్వీఆర్ఎన్ శర్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. శర్మ చేపట్టిన పాదయాత్ర బుధవారం పెద్దపల్లికి చేరింది. ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఏపీ నుంచి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 23: న్యాయసేవాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని నిట్టూరులో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి స్వప్నారాణి మాట్లాడారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరపున సామాన్యులకు న్యాయవాదులను నియమించి ఉచితంగా న్యాయసేవలు అందిస్తామని తెలిపారు. ఈ పలుచట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చీఫ్ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చ శ్రీనివాస్ యాదవ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, లీగల్ ఏయిడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సుకు బస్సులో వచ్చిన జడ్జి

సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి స్వప్న రాణి నిట్టూరులో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు బస్సులో వచ్చారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

క్రీడోత్సవాలు ప్రారంభం

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్23: భూపతిపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే విద్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే విద్యాలయాల క్రీడోత్సవాలను మ్మెల్యే చింతకుంట విజయరమణరావు బుధవారం ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యేను ప్రిన్సిపాల్ రాజేశం సత్కరించిం, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఎంజేపీ విద్యాలయాల జిల్లా కన్వీనర్ మణిదీప్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, సాయిరి మహేందర్, చిలుక సతీశ్, కల్లెపల్లి జానీ, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ముగిసిన సింగరేణి వార్షిక పోటీలు

గోదావరిఖని, అక్టోబర్ 23: వర్కుపీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ వార్షిక క్రీడాపోటీలు గత రెండు రోజులుగా జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో క్రీడా ఉద్యోగులకు చేపట్టగా బుధవారంతో పోటీలు ముగి శాయి. కబడ్డీ పోటీలో రామగుండం 1,2 ఏరియాలు, బెల్లం పల్లి, మందమర్రి జట్లు పోటీలో పాల్గొనగా ఫైనల్‌లో ఇల్లందు మణుగూరు వర్సెస్ కార్పొరేట్ జట్లు తలపడ్డాయి. ఇటీ ముగింపు పోటీలకు సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలితకుమార్ హాజరై ప్రథమ స్థానంలో బాల్ బ్యాట్‌మెంటన్ పోటీలో గెలుపొందిన బెల్లంపల్లి జట్టుకు, ద్వితీయ స్థానంలో నిలిచిన శ్రీరాంపూర్ జట్టుకు బహుమతులు ప్రధానం చేశారు.

మంత్రిని కలిసిన నాయకులు

మంత్రితో కొత్త శ్రీనివాస్

మంథని, అక్టోబర్23: రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాద్‌లోని ప్రజా భవన్ లో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంథని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి మంత్రిని ఆహ్వానించారు.

మత్స్యకారుల సమస్యలపై వినతి

రాష్ట్ర సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ కలిశారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చొర చూపాలని మంత్రికి విన్నవించారు. .

వెన్నంపల్లి రింగ్ రోడ్డుకు రూ.7కోట్లు మంజూరు

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్23: మండలంలోని వెన్నంపల్లిలో రింగ్ రోడ్డుకు ఎమ్మెల్యే విజయరమణారావు రూ.7కోట్లు మంజూరు చేయించారని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వెన్నంపల్లిలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మాజీ ఎంపీటీసీ జెట్టి దేవేందర్, నాయకులు కలవేన రమేశ్, పనాస మల్లయ్య, వెల్తురు రమేశ్, కారుకూరి శంకరయ్య, బీసగోని తిరుపతి, ఉప్పుల శ్రావణ్‌కుమార్, మునీర్, మాదాసి సతీశ్, శివరామ కృష్ణ, రమేశ్, ఈర్ల ప్రవీణ్, రాజయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సుల్తానాబాద్, అక్టోబర్ 23 : గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన అన్నయ్యగౌడ్‌ను రాష్ట్ర గౌడ సంఘం సభ్యులు బుధవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోడూరి పరశురాములు, గోపగాని సారయ్యగౌడ్, పడాల కొమురయ్యగౌడ్, ముత్యం శంకరయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులున్నారు.

గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు శిక్షణ

గోదావరిఖని, అక్టోబర్ 23: సింగరేణి గనులు డివిజన్‌కు సంబంధించిన విధి విధానాలను, యాజమాన్యంతో కార్మిక సంఘాల సంబంధాల అంశాలపై హైదరాబాద్‌లో గుర్తింపు కార్మిక సంఘం, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు బుధవారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యా యి. సింగరేణి యాజమాన్యం, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ ఈ నెల 26వరక కొనసాగనుంది. ఈ శిక్షణకు ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ప్రారంభోత్సవ ఉపన్యాసం చేయగా నాయకులు ఎల్ ప్రకాశ్, వైవీ రావు, మడ్డి ఎల్లా గౌడ్, కూసన వీరభద్రం, వంగ వెంకట్, ఆరెల్లి పోశం, జీగురు రవీందర్, రాంచంద్రారెడ్డి, భాజీ సైదా, కే మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఉపాధ్యాయులు ఉన్నారు.

నేలవాలిన వరి

కమాన్‌పూర్, అక్టోబర్ 23: మండలంలో ఈదురు గాలులతో కురిసి వర్షానికి పలు గ్రామాల్లో వరి పైరు నేలవాలింది. సిద్దిపల్లెకు చెందిన బంగారు మహేశ్ కమాన్‌పూర్ శివారులో రెండెకరాల్లో వరి సాగు చేయుగా, వర్షానికి నేలవాలింది. అదేవిధంగా మండలంలో పొట్ట దశకు వచ్చిన వరి పంటలు నేలవాలడంతో రైతులు దిగుబడిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేశోరాం కర్మాగారం మాజీ ప్రెసిడెంట్ మృతి

పాలకుర్తి, అక్టోబర్23: బసంత్‌నగర్‌లోని బీకే బిర్లా గ్రూప్‌నకు చెందిన కేశోరాం సిమెంటు కర్మాగారాన్ని నిర్మించి, 40 ఏళ్లు అన్నీ తానై నడిపిన కేసీ జైన్(85) బుధవారం అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతిచెందారు. 1968లో బీకే బిర్లా గ్రూప్‌నకు చెందిన కేశోరాం సిమెంటు కర్మాగారాన్ని ఈ ప్రాంతంలో నెలకొల్పినప్పటి నుంచి 2018 వరకు సుమారు 50 ఏళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కర్మాగారం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బసంత్‌నగర్ సిమెంటు ఫ్యాక్టరీ చుట్టు పక్కల గ్రామాల్లో వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించారు. సామాన్య కుటుంబంలో పుట్టి, ఆ రోజుల్లోనే చార్టెడ్ అకౌంటెంట్(సీఏ) చదివి, బీకే బిర్లా గ్రూప్‌లో ఉద్యోగం సంపాదించారు. బీకే బిర్లా గ్రూప్ అధినేత బసంత్‌కుమార్ బిర్లాకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ, కంపెనీలోని కేశోరాం గ్రూప్‌నకు డైరెక్టర్‌గా, బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారంతోపాటు, కర్ణాటక రాష్ట్రం సెడేం జిల్లాలోని వాసవదత్తా సిమెంటు, రాజస్థాన్ రాష్ట్రంలోని మంగళం సిమెంటు కర్మాగాన్ని నడిపించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో దేవాలయాలకు ఉచితంగా సిమెంటు సరఫరా చేశారు. హరితహారం ద్వారా రాజీవ్ రహదారికి ఇరువైపులా వందలాది వృక్షాలు నాటించారు. కరీంనగర్‌లోని ఉజ్వలపార్కులో సుదర్ఘీకాలం మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఏర్పాటు చేసి, నిర్వహణ చూసుకున్నారు. బసంత్‌నగర్, పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లి, కన్నాల, జీడీనగర్, రాణాపూర్, పెద్దపల్లి, బ్రాహ్మణపల్లి, రాగినేడు, అందుగులపల్లి, రామారావుపల్లి, జయ్యారం, పుట్నూర్, కొత్తపల్లి గ్రామాల్లో వందలాది కుటుంబాలకు ఉపాధినిచ్చి కాంట్రాక్టు, పర్మినెంటు కార్మికులుగా ఉద్యోగావకాశాలు కల్పించారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో, రెండ